


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 6 అక్టోబర్ 2025 పేజీలు 8


## సైబరాబాద్‌లో
# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

### 354 మంది మందుబాబుల పట్టివేత



మాదాపూర్,మేజర్ న్యూస్ : సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లో మద్యం తాగి వాహనం నడుపుతున్న 416 మందిని పట్టుకున్నారు. శనివారం రాత్రి వివిధ ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 354 మంది పట్టుబడ్డారు . సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మాదాపూర్, గచ్చిబౌలి, అల్వాల్, రాజేంద్రనగర్, శంషాబాద్, శంకర్‌పల్లి, మియాపూర్,జీడిమెట్ల ,షాద్ నగర్, నార్సింగి, మేడ్చల్, రామచంద్రపురం, తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ విభాగం తనిఖీలు చేపట్టింది. 321 ద్విచక్ర వాహనాలు, 13 త్రిచక్ర వాహనాలు,80 నాలుగు చక్రాల వాహనాలు 02,హెవీ వెహికల్స్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ మేరకు మద్యం సేవించి వాహనం నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేశారు.మొత్తం 354 మంది వ్యక్తుల రక్తంలో 35 %ఎస్త్ర/100 ఎశ్రీ శీ 200 ఎస్త్ర/100ఎశ్రీ% , 48 మంది వ్యక్తుల రక్తంలో ఆల్కహాల్ గాఢత 201 %ఎస్త్ర%/100 నుంచి 300 %ఎస్త్ర/100ఎశ్రీ% వరకు ఉందని,14 మంది %- 550 ఎస్త్ర/100 ఎశ్రీ% కంటే బీఏసీ రేంజ్ 500ఎంజీల కంటే ఎక్కువగా ఉన్నవారు 06 మంది ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ మేరకు పట్టుబడిన వాహనదారులందరినీ న్యాయస్థానంలో హాజరు పరిచినట్లు తెలిపారు. కాగా, మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమై ఇతరుల ప్రాణాలు తీస్తే వారిపై భారతీయ న్యాయ సన్‌హిత 2023 చట్టం, 105 సెక్షన్ కింద గరిష్ఠంగా 10 ఏండ్ల వరకు జైలు శిక్ష, జరిమానా విధించడం జరుగుతుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# మహోన్నతమైన వ్యక్తి గడ్డం వెంకటస్వామి

- కార్మిక నాయుడిగా చిరస్థాయిగా నిలిచిన కాకా
- వెంకటస్వామి జయంతి సభలో మంత్రి పొన్నం ప్రభాకర్




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 5 : అంబేద్కర్ ఆలోచన విధానాలను తన జీవితంలో పాటించిన మహోన్నతమైన వ్యక్తి కాకా అని తెలంగాణ రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి 96వ జయంతి వేడుకలు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జూపల్లి కృష్ణారావు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని వెంకటస్వామి (కాకా) చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ .. సమాజంలో మార్పు రావాలని పనిచేసిన వ్యక్తి కాకా కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు . తెలంగాణ సాధన కోసం చివరి వరకు పోరాటం చేశారని వివరించారు. దళిత, బహుజనుల కోసం అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు . తన తండ్రి బాటలో కొడుకులు నడుస్తున్నారని పేర్కొన్నారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాజకీయాల్లో కొన్ని పేర్లు చిరస్మరణీయంగా ఉండే వ్యక్తుల్లో కాకా ఒకరని తెలిపారు.

మిగతా 2లో

## సమన్వయం లేకనే మన్సూరాబాద్ పెద్ద చెరువు
# సమస్య పరిష్కారం అయితలేదు



హయత్ నగర్, మేజర్ న్యూస్: శాఖల మధ్య సమన్వయ లోపంతో మన్సురాబాద్ పెద్ద చెరువు సమస్య పరిష్కారం కావడం లేదని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి మండిపడ్డారు. ఆదివారం ఆయన పెద్ద చెరువు పరిసర ప్రాంతాల్లో పర్యటించి సమస్యలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిహెచ్ ఎంసి, ఇరిగేషన్, హైడ్రా, హెచ్ఎమ్డబ్ల్యూఎస్ అండ్ ఎస్బిఐ 20 శాఖల మధ్య సమన్వయ లోపం వల్ల చెరువు పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని అన్నారు. పైన ఉన్న వనస్థలి పురం పరిసర సుమారు 500 కాలనీలో నుంచి వాట్సాప్ నీరు వచ్చి పెద్ద చెరువులో చేరుతున్నప్పటికీ రసం పూర్తిగా నిలిచి పోయిన బాక్స్ నాల పనులు,

మిగతా 2లో

## తత్వమసి సేవా సమాజం ఆధ్వర్యంలో
# నేడు 18 పడుల మహా పడిపూజ



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల డివిజన్ జీడిమెట్ల గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో తత్వమసి సేవా సమాజం ఆధ్వర్యంలో డిసెంబర్ 6న సుచిత్రలోని టీఎన్ఆర్ నార్త్ సిటీ ఓపెన్ గ్రౌండ్ లో 18 పడుల మహా పడిపూజ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై తత్వమసి సేవా సమాజం ఆధ్వర్యంలో నిర్వహించనున్న 18 పడుల మహా పడిపూజ కార్యక్రమ వాల్ పోస్టర్ ను, తత్వమసి సేవా సమాజం జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష అనేది మనలో క్రమశిక్షణను, వ్యక్తిగతంగాను, సమాజ పరంగాను మార్పును తీసుకువస్తుందని అన్నారు.

మిగతా 2లో

## సమన్వయం లేకనే మన్సూరాబాద్ పెద్ద చెరువు సమస్య పరిష్కారం అయితలేదు

**మొదటి పేజి తరువాయి :**

ఎఫ్ టి ఎల్ సలాం పై కోర్టు కేసు క్లియరెన్స్ లేకపోవడం వలన చెరువులో మురుగునీరు కలిసిపోతుంది పర్యావరణానికి యాని కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే, కోర్టు క్లియరెన్స్ ప్రక్రియను వేగవంతం చేసి, నిలిచిపోయిన బాక్స్ నాలా పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.



# అంబేద్కర్ అందించిన వజ్రాయుధం ఓటు హక్కు...

- బోడుప్పల్లో 346వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల
- రాజకీయ పార్టీలు నిరుపేదలకు, నిజాయితీపరులకు సీట్లు ఇవ్వాలి
- బడుగు, బలహీన వర్గాలు రాజకీయ రంగంలో రాణించాలి
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య




మేడిపల్లి మేజర్ న్యూస్ అక్టోబర్ 05 డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రజలకు అందించిన వజ్రాయుధం ఓటు హక్కు అని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య అన్నారు. ఈ మేరకు ఆదివారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 346వ ఆదివారం జ్ఞానమాల సమర్పించి నివాళులర్పించాలి. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు ఆయా రిజర్వేషన్లను అనుసరిస్తూ నిరుపేదలకు అధిక ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.అప్పుడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లకు నిజమైన న్యాయం జరుగుతుందని అన్నారు.అదేవిధంగా అంబేద్కర్ కల్పించిన ఓటు అనే ఆయుధాన్ని నిస్వార్ధంగా ప్రజాసేవ చేసే నాయకులను మాత్రమే ఓటు వేయాలని, నేడు రాజకీయమంటే ఒక వ్యాపారంలా చూస్తున్నా పార్టీలను, నాయకులను, పక్కన పెట్టాలని, రాజకీయ నాయకుల ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగల నాయకులను ఎన్నుకోవడానికి మాత్రమే ఓటు హక్కును వినియోగించాలని నత్తి మైసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రొయ్య లక్ష్మీనారాయణ, రాపోలు శ్రీరాములు, బండారి సాయి, చిల్ల అంజయ్య, యేసు రాజు, సగ్గు నరసింహ, జడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా జడివాన

## అకాల వర్షానికి నేలమట్టం అయిన పత్తి పంటలు లబోదిబోమన్న రైతు



బషీరాబాద్ మేజర్ న్యూస్ అక్టోబర్ 05) బషీరాబాద్ మండల వ్యాప్తంగా ఆదివారం తెల్లవారుజామున ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది వర్షానికి లోతట్టు ప్రాంతాలన్నీ జ ల మ ం య ం మ ం య్యా ం ు బషీరాబాద్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రి పక్కన ఉన్న పక్క గోడ కూలీ స్థానిక నివసిస్తున్న వ్యక్తి పై పడడంతో స్థానికులు అబ్దుల్ ఖదీర్, తులసి, రాళ్లలో చిక్కుకున్న వ్యక్తిని కాపాడారు. ఎస్సై నుమాన్ అలీ కి సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని



నివసిస్తున్న వారితో మాట్లాడి వెంటనే పాత ఇండ్ల నుంచి ఖాళీ చేయించారు. అనంతరం మాట్లాడుతూ వర్షం కురిసే సమయంలో పాత ఇండ్లలో నివసం చేరదని హెచ్చరించారు. మండల కేంద్రంలో ఇంకెవరైనా పాత ఇండ్లలో నివాసం ఉంటున్న సమాచారం తనకు సమాచారంఇస్తే వారిని వెంటనే ప్రభుత్వ కార్యాలయాల్లో నివాసం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మండల వ్యాప్తంగా జోరుగా కురుస్తున్న వర్షాలకు చేతికొచ్చిన పంటలు నేలమట్టం కావడంతో రైతులు దిగులు పడుతున్నారు. తమను ప్రభుత్వం నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం అందించే విధంగా అధికారులు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు ప్రయత్నం చేయాలన్నారు రైతులు.

# మేడిపల్లి పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



మేడిపల్లి మేజర్ న్యూస్ అక్టోబర్ 05 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేడిపల్లి మండల పద్మశాలి సంఘం భవన కార్యాలయంలో ఆదివారం కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం సంఘం ఎన్నికల ప్రక్రియను నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా అధ్యక్షుడిగా బండారు మల్లేశం, గౌరవాధ్యక్షుడిగా రుద్ర పాపయ్య, ప్రధాన కార్యదర్శిగా బిట్ల శ్రీనివాస్, కోశాధికారిగా మామిళ్ళపల్లి లక్ష్మయ్య, ఉపాధ్యక్షులుగా నామాల రవీందర్,గోమారం సుధాకర్, చిప్ప శ్రీనివాస్ ను ఎన్నుకున్నట్లు ఆ సంఘ సభ్యులు వివరించారు.అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ పద్మశాలి సంఘం పటిష్టతకు తన శక్తివంచన లేకుండా పాటుపడతామని అన్నారు. సమిష్టిగా సంఘ కార్యకలాపాలను నిర్వహిస్తూ అందరి సహాయ సహకారాలతో పద్మశాలి సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు బండారు మల్లేశం, ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల రిజర్వేషన్లపై ఆశావహుల్లో అయోమయం

**మేధావులు, రాజ్యాంగ నిపుణులతో తదుపరి కార్యాచరణకై**

**"ప్రజా ఐక్య కూటమి" రౌండ్ టేబుల్ సమావేశం - దాసు సురేశ్ , కన్వీనర్**



హైదరాబాద్, మేజర్న్యూస్,తెలంగాణ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల్లో కల్పిస్తామన్న 42 శాతం రిజర్వేషన్ లను అడ్డుకోవడానికి హైకోర్టు సుప్రీంకోర్టులలో వరుసగా నమోదు అవుతున్న రిట్ పిటిషన్లతో అభ్యర్థులలో పెంచిన 42 శాతం రిజర్వేషన్లు అమలు అవుతాయా లేదా అనే సందిగ్ధత కొనసాగుతున్నదని ప్రజా ఐక్య కూటమి కన్వీనర్ దాసు సురేశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పరిస్థితిని అధిగమించి అభ్యర్థులకు దిశా నిర్దేశం చేసే దిశగా రాజ్యాంగ నిపుణులు, మేధావులు, పలు రాజకీయ పార్టీల ప్రముఖులతో మంగళవారం ఉదయం 11 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం నందు రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని కుల సంఘాల నాయకులు , విద్యార్థి మహిళా కార్మిక వృత్తి కులాల నాయకులు హాజరయ్యి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలు తమ రాజకీయ అవకాశాలను ఇనుమడింపజేసుకోవాలని కూటమి కోఆర్డినేటర్ మడత కిశోర్ హైదరాబాద్ కేంద్రంగా ఉన్న

## అమ్మవారి దీక్ష బూనిన

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

హైదరాబాద్, మేజర్న్యూస్, ప్రతినిధి: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దసరా పండుగను పురస్కరించుకొని తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా జరిగే దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కేంద్ర హొంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అమ్మవారి దీక్ష తీసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు హిందువు బంధువులు, రాష్ట్రీయ స్వయంసేవక్ ప్రతినిధులు, విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు, భారతీయ జనతా పార్టీ నాయకులు అనుబంధ సంస్థల నాయకులు కార్యకర్తలు బండి సంజయ్ తో కలిసి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు దసరా సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి కేంద్ర హొంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసి పండగల శు భాకాంక్షలు తెలిపారు.

## మహోన్నతమైన వ్యక్తి గడ్డం వెంకటస్వామి




**మొదటి పేజి తరువాయి :** స్వయంగా కార్మిక నాయకుడి నుండి కేంద్ర మంత్రిగానే కాకుండా సిడబ్ల్యుసి సభ్యులుగా విశేష సేవ అందించి పదవులకు వన్నె తెచ్చిన నేత కాకా అని కీర్తించారు. కార్మిక నాయకుడిగా బడుగు, బలహీన వర్గాల గొంతుకగా నిలిచారని పేర్కొన్నారు. తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమాల్లో అనేక పోరాటాలు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల కు ఎన్ని అడ్డంకులు వచ్చిన అవరోధాలు వచ్చిన ప్రభుత్వం ముందుకు పోతుందని స్పష్టం చేశారు. కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, పార్లమెంట్ సభ్యులు వంశీ కృష్ణ, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు , భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తత్వమసి సేవా సమాజం ఆధ్వర్యంలో నేడు 18 పడుల మహా పడిపూజ

**మొదటి పేజి తరువాయి :**

ప్రతి సంవత్సరం అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా భక్తులకు కళ్ళకు కట్టినట్టు నిర్వహిస్తున్న తత్వమసి సేవా సంఘానికి అభినందనలు తెలిపారు. అదేవిధంగా శబరిమలైలో 60 రోజులు అన్నదానం చేయాలనుకుంటున్నామని వారు చెబుతుండటం చాలా సంతోషంగా ఉందని, తత్వమసి సేవా సమాజం ఆధ్వర్యంలో నిర్వహించే ఏ కార్యక్రమానికైన నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో తత్వమసి సేవా సంఘం సభ్యులు చంద్రం స్వామి, మురళీకృష్ణ స్వామి, జైహింద్ గౌడ్, నాగరాజు స్వామి, కృష్ణారెడ్డి స్వామి, శ్రీధర్ స్వామి, శివకుమార్ స్వామి, కుంట సిద్ధిరాములు స్వామి, కృపాకర్ రాజు స్వామి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్ రాజు, కాలే గణేష్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మాధవ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్.కె.నర్సింహా, బాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోయంబత్తూరులో ఉత్కంఠభరితంగా ముగిసిన ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ మూడో రౌండ్

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కోయంబత్తూరులోని కారి మోటార్ స్పీడ్‌వేలో నయారా ఆధ్వర్యంలో, మొబిల్1 ప్రదర్శనతో జరిగిన ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ మూడో రౌండ్ ఆదివారం ఉత్కంఠభరితంగా ముగిసింది, మండుతున్న వేడిలోనూ డ్రైవర్లు తమ ప్రతిభను చాటుకుని మోటార్‌స్పోర్ట్ అభిమానులకు అద్భుతమైన రేసులను అందించారు, మూడు విభాగాలుగా జరిగిన ఈ పోటీల్లో ఇండియన్ రేసింగ్ లీగ్, ఫార్ములా 4 ఇండియన్ ఛాంపియన్‌షిప్, ఫార్ములా ఎల్ జి బి 4 వర్గాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి, ఇండియన్ రేసింగ్ లీగ్‌లో గోవా ఏసెస్ %జీూ% రేసింగ్ తరఫున రౌల్ హైమాన్ తన అనుభవం, నైపుణ్యంతో 16 మూలల ట్రాక్‌పై ఆధిపత్యం చాటుకుని సీజన్‌లో రెండో విజయాన్ని సాధించాడు, స్పీడ్ డెమన్స్ ఢిల్లీకి చెందిన షహాన్ అలీ మోహ్సిన్ ఆరు సెకన్ల తేడాతో రెండో స్థానంలో, కిచ్చాస్ కింగ్స్ బెంగళూరుకు చెందిన రుహాన్ అల్వా మూడో స్థానంలో నిలిచి పోడియం పూర్తి చేశారు, ఈ రేసు సందర్భంగా బాలీవుడ్ నటుడు, స్పీడ్ డెమన్స్ ఢిల్లీ జట్టు యజమాని అర్జున్ కపూర్ కూడా ట్రాక్‌సైడ్‌లో ఉండి ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు, ఇక ఫార్ములా 4 ఇండియన్ ఛాంపియన్‌షిప్‌లో మూడు రేసులు ఉత్కంఠ రేపగా, చెన్నై టర్బో రైడర్స్‌కి చెందిన కెన్యా డ్రైవర్ షేన్ చందారియా రేస్ 2లో లైట్స్-టు-ఫ్లాగ్ విజయంతో మెరిశాడు, గోవా ఏసెస్ తరఫున లువివే సంబుద్లా రెండో స్థానంలో, అహ్మదాబాద్ అపెక్స్ రేసర్స్ తరఫున జపాన్ స్టార్ ఇట్సుకి సాటో మూడో స్థానంలో నిలిచారు, రేస్ 3లో చివరి ల్యాప్‌లో చోటుచేసుకున్న సన్నివేశం ఆసక్తిని రేపగా సాటో అద్భుతమైన కంబాక్‌తో విజయం సాధించగా సంబుద్లా రెండో స్థానాన్ని, కోల్‌కతా రాయల్ టైగర్స్‌కు చెందిన ఇషాన్ మాదేష్ మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నారు, రేస్ 4లో మాదేష్ అదరగొట్టే రీతిలో నడిపి చందారియాను, సైశివ శంకరన్‌ను అధిగమించి విజయాన్ని సాధించి సీజన్‌లో తన రెండో గెలుపును నమోదు చేశాడు, దీంతో కోయంబత్తూరులో ఫార్ములా 4 రేసులు ఉత్కంఠభరిత వాతావరణంలో ముగిశాయి, ఇదే సమయంలో 28వ జెకె




టైర్ నేషనల్ రేసింగ్ ఛాంపియన్‌షిప్‌లోని ఫార్ములా ఎల్ జి బి 4 వర్గం రేసులు కూడా విశేష ఆసక్తిని రేపగా, బెంగళూరుకు చెందిన ఎం స్పోర్ట్స్ డ్రైవర్ ధ్రువ్ గోస్వామి రేస్ 3లో పోల్ పొజిషన్‌ను విజయంగా మలచుకుని తన మొదటి గెలుపును నమోదు చేశాడు, డార్క్ డాన్ రేసింగ్‌కు చెందిన దిల్జిత్ టీఎస్ తీవ్ర పోటీ ఇచ్చి రెండో స్థానంలో నిలవగా అదే జట్టుకు చెందిన మెహుల్ అగర్వాల్ మూడో స్థానంలో నిలిచాడు, రేస్ 4లో మాత్రం అగర్వాల్ ఘనంగా తిరిగి వచ్చి సీజన్‌లో తన మూడో విజయాన్ని నమోదు చేశాడు, దిల్జిత్ రెండో స్థానంలో, గోస్వామి మూడో స్థానంలో నిలిచారు, ఇలా మూడు వర్గాల పోటీలు ఉత్కంఠభరితంగా సాగి ప్రేక్షకులను అలరించగా, రౌండ్ 3 ముగింపుతో ఇప్పుడు రేసర్ల దృష్టి రాబోయే గోవా ఓషన్ ఫ్రంట్ స్ట్రీట్ సర్క్యూట్‌పైకి మళ్లింది, ముంబైలో జరగబోయే నైట్ రేస్‌తో ఈ సీజన్ గ్రాండ్ ఫినాలేకు సిద్ధమవుతుండగా, దేశవ్యాప్తంగా మోటార్‌స్పోర్ట్‌కి పెరుగుతున్న ఆదరణ, యువ డ్రైవర్ల ప్రతిభ అంతర్జాతీయ వేదికలకు చేరుకునే దిశగా ఈ పోటీలు నాంది పలుకుతున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# ప్రాథమిక చికిత్స ఎంతో మేలు చేస్తుంది

**పోచారం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్**



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 05) : అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక చికిత్స ఎంతో ఉప యోగకరమని పోచారం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్ తెలిపారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రకాష్‌నగర్ కాలనీలో మెరాకిల్ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన నానావత్ రెడ్యా నాయక్ క్లినిక్‌ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ...మానవాళికి ప్రాథమిక చికిత్స ఎంతో మేలు చేస్తుంది. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందుబాటులోకి రావడానికి సమయం పట్టే సందర్భాల్లో ప్రాథమిక చికిత్స ప్రాణరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రజా ఆరోగ్య దృష్ట్యా సమీప ప్రాంతాల్లో క్లినిక్ కు అందుబాటులో ఉండడం అత్యవసర సమయాల్లో ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ రోజుల్లో వైద్యులు దేవుళ్లతో సమానం అని అన్నారు. మెరాకిల్ క్లినిక్ స్థానికులకు మెరుగైన ప్రాథమిక వైద్య సేవలు అందించి ప్రజల విశ్వాసాన్ని పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, డాక్టర్ శివకృష్ణ, రమేష్, మల్లేష్, మహేష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ ఇన్‌స్టిట్యూషన్‌తో కలిసి వైద్య విద్య అందిస్తున్న జీఎస్‌ఎల్ వైద్య విద్యా సంస్థ

**ఇండియా-ఉజ్బెకిస్థాన్ భాగస్వామ్యంలో ఈ తరహా కోర్సు ఇదే మొట్టమొదటిది**





హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: రాజమండ్రికి చెందిన జీఎస్‌ఎల్ వైద్య విద్యా సంస్థ ఉజ్బెకిస్థాన్‌లోని ఇంపల్స్ మెడికల్ ఇన్‌స్టిట్యూషన్‌తో కలిసి సంయుక్తం గా వైద్యవిద్య కోర్సు అందిస్తున్నట్లు ఆదివారం ప్రకటించింది. జాతీయ వైద్య కమిషన్ (ఎన్‌ఎంసీ) నిబంధనలకు పూర్తిగా కట్టుబడుతూ ఇలాంటి కోర్సు చేపట్టడం ఇదే మొట్టమొదటి సారి. ఉజ్బెకిస్థాన్‌లో వైద్యవిద్య చదవాలనుకుంటున్న భారతీయ విద్యార్థులకు ఈ భాగస్వామ్యం ఎంతో మేలుచేస్తుంది. దీనివల్ల వారు తిరిగి భారతదేశానికి వచ్చి ఇక్కడ విజయవంతంగా ప్రాక్టీసు చేయొచ్చు. ఇంపల్స్ మెడికల్ ఇన్‌స్టిట్యూట్‌లోని కోర్సులు ఎన్‌ఎంసీ మార్గదర్శకాలు, యునైటెడ్ స్టేట్స్ మెడికల్ లైసెన్సింగ్ ఎగ్జామినేషన్ (ఎస్‌ఎస్‌ఎంఎల్‌ఈ) ప్రమాణాలు రెండింటికీ అనుగుణంగా ఉన్నాయి. కరిక్యులంను భారత్, ఉజ్బెకిస్థాన్‌లకు చెందిన విద్యారంగ నిపుణులు కలిసి రూపొందించారు. ఇది భారతీయ ఎంబీబీఎస్ సిలబస్, అంతర్జాతీయ వైద్య ప్రమాణాలకు అనుగుణంగా ఉంటూ,.సీబీఎంఈ (భారత వైద్యకళాశాలల కరిక్యులం )ను పాటిస్తుంది. దీనివల్ల ఇండియా, అమెరికా, ఇంగ్లండ్, ప్రపంచంలోని మరేదేశంలోనైనా ప్రాక్టీసు చేసుకోవడానికి వీలుగా విదేశాల్లో చదివేందుకు ఇది సరైన ఆప్షన్‌గా విద్యార్థులకు ఉంటోంది. ఈ సందర్భంగా జీఎస్‌ఎల్ వైద్య విద్యా సంస్థ డైరెక్టర్ డాక్టర్ తరుణ్ గోగినేని మాట్లాడుతూ, “విదేశాల్లో వైద్యవిద్య అభ్యసించే విద్యార్థులు ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ లైసెన్స్ (ఎఫ్‌ఎంజీఎల్) 2021 నిబంధనలకు కట్టుబడి ఉండాలని ఎన్‌ఎంసీ సూచించింది. ఈ ప్రమాణాలు పాటించని సంస్థల్లో చదివినవారు ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ ఎగ్జామినేషన్ (ఎఫ్‌ఎంజీఈ) లాంటి లైసెన్సింగ్ పరీక్షలకు అర్హులు కారు. ఇందుకు బాధ్యత పూర్తిగా విద్యార్థులదే అవుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఓ), ఈసీఎఫ్‌ఎంజీల నుంచి ఎక్రెడిటేషన్, రిపబ్లిక్ ఆఫ్ ఉజ్బెకిస్థాన్‌కు చెందిన విద్య, సైన్స్, ఇన్నోవేషన్ మంత్రిత్వశాఖ నుంచి గుర్తింపు ఉన్న ఇంపల్స్ మెడికల్ ఇన్‌స్టిట్యూషన్‌తో చేతులు కలపడం ద్వారా, జీఎస్‌ఎల్ మెడికల్ ఇన్‌స్టిట్యూషన్స్ విద్యార్థులకు సురక్షితమైన, నమ్మదగిన మార్గాన్ని జీఎస్‌ఎల్ మెడికల్ ఇన్‌స్టిట్యూషన్స్ చూపిస్తోంది” అన్నారు. 2021 నాటి ఎఫ్‌ఎంజీఎల్ నిబంధనల ప్రకారం విదేశాల్లో కనీసం 54 నెలల వైద్యవిద్య, 12 నెలల ఇంటర్న్‌షిప్ ఉండాలి. కొత్త జీఎస్‌ఎల్ ఇంపల్స్ వైద్యవిద్యలో భాగంగా ఉజ్బెకిస్థాన్‌లోని 43కు పైగా భాగస్వామ్య ఆస్పత్రులలో 12 నెలల ఇంటర్న్‌షిప్ కూడా ఉంది. దీంతో విద్యార్థులు రోగులకు చికిత్సలు చేస్తూ శిక్షణ పొందగలరు. ఈ రెండు సంస్థల భాగస్వామ్యం గురించి ఇంపల్స్ మెడికల్ ఇన్‌స్టిట్యూషన్ ప్రెసిడెంట్ డాక్టర్ బఖ్తినూర్ ఒయ్‌బుటేవిచ్ ఖుదనొవ్ మాట్లాడుతూ, “ఉజ్బెకిస్థాన్ లోని తాష్కెంట్, నమన్‌గన్ ప్రాంతాల్లో ఉన్న ఇంపల్స్ మెడికల్ ఇన్‌స్టిట్యూషన్ అంతర్జాతీయ వైద్యవిద్యకు ప్రతిష్ఠాత్మక కేంద్రంగా నిలిచింది. అత్యాధునిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన బోధకులు, ఇంగ్లిషు మీడియం కరిక్యులం, అందుబాటులో ఫీజులతో విద్యార్థులకు నిజమైన అంతర్జాతీయ అభ్యసన వాతావరణాన్నిఅందిస్తుంది. జీఎస్‌ఎల్ మెడికల్ ఇన్‌స్టిట్యూషన్స్‌తో భాగస్వామ్యం ద్వారా మా విద్యార్థులు భారతీయ, అంతర్జాతీయ ఫ్యాకల్టీ నుంచి పాఠాలు వింటారు. ఇండియా వెళ్లి లైసెన్సింగ్ పరీక్షలకు హాజరవ్వగలరని తెలిపారు. ఈ సందర్భంగా రోహిత్, సీఓఓ, నియో, జీఎస్సెల్ అంతర్జాతీయ అవుట్‌రీచ్ హెడ్, మాట్లాడుతూ, “ఈ భాగస్వామ్యం వల్ల భారతీయ విద్యార్థులకు స్వదేశంలో ఉండే సదుపాయాలు, అంతర్జాతీయ స్థాయి నాణ్యమైన విద్య లభిస్తాయి. అసలైన మృతదేహాల డిసెక్షన్లతో పాటు భారతీయ ఎంబీబీఎస్‌కు అనుగుణంగా ఉండే కరిక్యులం, అత్యాదునిక హాస్టళ్లలో అసలైన భారతీయ ఆహారం.. ఇవన్నీ భారతీయ విద్యార్థులకు చాలా సుఖంగా, సురక్షితంగా ఉండేలా అనిపిస్తాయి. అదే సమయంలో తిరిగి రాగానే కెరీర్‌కు వారు సిద్ధం కావచ్చని వివరించారు.

## అనారోగ్యంతో ఉన్న బాల్య మిత్రునికి ఆర్థిక సహాయం

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 05) కుల్కచర్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న బాల్య స్నేహితుడు బైరం ఉషయ్య అనారోగ్యానికి గురి అయ్యాడు. విషయం తెలుసుకున్న మిత్రులు ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి రూ.20వేల ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణాజి, మహబూబ్ ఆలీ, భీమయ్య, మధు, చంద్రశేఖర్, నీలయ్య, ఆంజనేయులు, జలాల్, ఉస్మాన్ అలీ, కేశవులు, నర్సింలు, ఆంజనేయులు, కృష్ణారెడ్డి, రాజ వర్ధన్ రెడ్డి, నారాయణ, సీనయ్య, విజయ్, తుప్పలి ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుని కలిసిన పిఎన్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 05)తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రాంచందర్ రావు ను పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, జాట్ జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ పట్టణంలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా వివేక్ వెంకటస్వామి 96వ జయంతి కార్యక్రమం

చౌడాపూర్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 05):చౌడాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కేంద్ర మాజీ మంత్రివర్యులు నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఆయన ఎంతో కృషిచేసి,తెలంగాణ కోసం కేంద్రన్ని ఒప్పించి తెలంగాణ ఏర్పాటుకు ఎంతో కృషిచేసిన వ్యక్తి కీర్తిశేషులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి 96వ జయంతి వేడుకను మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,మండల ఎస్టీ సెల్ నాయకులు నరసింహ నాయక్,శివరాం నాయక్,ఉమాపతి రెడ్డి,పుట్ట యాదయ్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,కొకటం శివశంకర్,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బి.వెంకటేష్,చేవ్వ యాదయ్య,కృష్ణయ్య,పరిగి రాములు,రాము,గోపాల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

చౌడాపూర్,మేజర్ న్యూస్( అక్టోబర్ 05): చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని చౌడాపూర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షుడిగా పరిగి కరుణాకర్,ఉపాధ్యక్షుడిగా జి.వెంకటేష్ ప్రధాన కార్యదర్శిగా పరిగి నర్సింలు, కమిటీ సలహాదారులుగా పరిగి ఆంజనేయులు, మొగిలిగిద్ద దాసు,ప్రసాద్,గూడెం ప్రభు,రాములు,దాసరి రామకృష్ణ, చెవుల చెన్నయ్య,గంగపూర్ రాములు, ప్రభాకర్, శ్రీను, కృష్ణయ్య గోవర్ధన్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

**IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE, CUM III ADDL' JUDICIAL MAGISTRATE OF FIRST CLASS MEDCHAL MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI O.S.NO. 749 OF 2025**

**Between:**
**Smt. Sharmila Todupunoori and 2 others .........Plaintiffs**
And
**1.** The Tahasildar/MRO, Malkajgiri Mandal, Mechal- Malkajgiri Dist', Hyderabad.
**2.** All concerned .......... **Defendants**

Please take notice that all the plaintiffs namely **1. Smt. Sharmila Todupunoori, 2.Sri. Todupunoori Shashankand 3. Sri. Todupunoori Rahul** have instituted the above suit seeking Declaration to declare the plaintiffs are the legal heirs of **Late. Sri. T. Ram Mohan** (husband and father of plaintiffs 1 to 3), the suit scheduled property purchased by **Late Sri. T. Ram Mohan** vide Regd' Sale Deed bearing No.3854 of 2003 dt. 3rd July 2003 and duly registered at SRO Malkajgiri. The above suit is posted to **15-10-2025** for calling objections and reply from the concerned parties/public in General if any and therefore you are hereby summoned to appear in person or through an advocate duly instructed at **10.30 A.M. on 15-10-2025** before the Hon'ble Court, failing which the matter will be heard and the be determined ex-parte.

**"SUIT SCHEDULE PROPERTY"** All that part and parcel of the Residencial Flat bearing no.204, VRN Plaza, Malkajgiri, Hyderabad in First Floor, consisting of 850 Sq' feet of super built-up area including common arears, with 26.00 Sq' yards or 21.73 Sq' mtrs of premises bearing H. No. 9-45/1 & 9-41/2 on Plot No. 2 & 3 in Sy' no. 713/1, situated at Yadav Nagar, Malkajgiri Municipality and Mandal, now Medchal & Malkajgiri District' (Previously Rangareddy-Dist') **bounded by:** North Open to Sky, South: Staircase and Flat No. 205, East: Open to Sky, West By: 4'-6" Wide Corridor & Flat No. 203.
(BY ORDER OF THE HON'BLE COURT)
**Sd/- B. Ramasubramanyam**
**Y. Lakshmi Narayana**
**A.Y. Prabhakar Rao,** Advocates
Plot No. 17/1, SBH Colony,
West Marredpally, Secunderabad-500026

**IN THE COURT OF HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: KUSHAIGUDA O.S.No. 688 of 2025**

**Between:**
**Vellkanti Pochamma and another .....Plantiffs**
And
**1.** The Tahsildar, Kapra Mandal
**2.** All the Concerned
**.....Defendants**

The General public hereby informed that the Plaintiffs have filed the suit for Declaration to declare the legal heirs of **Late Vellkanti Yadagiri** who died on **21-01-2025.** The case is posted for any claims are objections on **27-10-2025** from any concern. Hence if any person is/are having any claims/objections they may appear before this Hon'ble Principal Senior Civil Judge, Medchal-Malkajgiri District at Kushaiguda on **27-10-2025 at 10:30 am** failing which the matter will be decided on the material available.
(By order of the Court)
Sd/- **Yata Bhaskar**
**Peeka Ramakrishna**
**Penchala Surender Rao**
Advocates
H.No.LIG-97, TSIIC Colony,
Post: ECIL, Hyderabad-500062
Cell No.
9849613691/9912317626

# బీసీలకు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు అన్యాయం చేస్తున్నాయి

## - రవితేజ గౌడ్ బ్లూ ఇండియా పార్టీ స్పోక్స్ పర్సన్




అమీర్ పేట,మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు అన్యాయం జరుగుతుందని బ్లూ ఇండియా పార్టీ తెలంగాణ రాష్ట్ర స్పోక్స్ పర్సన్ రవి తేజ గౌడ్ ఆరోపించారు.ఈ సందర్భంగా అయన మీడియా ముఖంగా జారీ చేసిన ఓ ప్రకటన ద్వారా మాట్లాడుతూ బీసీ సంఘాలన్నీ ఏకతాటిపై వచ్చి బీసీలకు చట్టసభలో, విద్యాపరం గా,ఉద్యోగపర ంగా బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కావాలని ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చిందన్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్థానిక సంస్థల బీసీల రిజర్వేషన్ కోసం 42 శాతం రిజర్వేషన్ జీవో జారీ చేస్తూ గవర్నర్ కు పంపడం జరిగిందన్నారు.దీనిపై రెడ్డి సమాజ వర్గానికి చెందినవారు 50శాతం కి మించి రిజర్వేషన్ అమలు చేస్తున్నారని హైకోర్టులో మరియు సుప్రీంకోర్టులో కేసు వేయడం ను బ్లూ ఇండియా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.బీసీలు రాజకీయపరంగా ఎదగకూడదని బిజెపి,కాంగ్రెస్, బీఆర్ఎస్ ల నాయకులు చూస్తున్నారన్నారు.ఈ విషయాన్ని మా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని రవితేజ గౌడ్ అన్నారు.బీసీల ఓట్లతో గెలిచిన పార్టీలు బీసీలకు విద్యాపరంగా రాజకీయపరంగా ఆర్థికపరంగా ఉద్యోగ పరంగా సామాజిక సమానత్వం ఇవ్వకుండా బీసీలకు కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు తీవ్రంగా అన్యాయం చేస్తున్నాయని దీనిని సహించేది లేదని బ్లూ ఇండియా పార్టీ ముక్ కంఠంతో హెచ్చరిస్తుందన్నారు.ఎన్నికల సమయంలో ఓట్లు వేయించుకొని రాజకీయ గద్దెనెక్కిన పార్టీలు ఈరోజు అదే బీసీలకు అన్యాయం చేస్తుంటే బ్లూ ఇండియా పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరిస్తున్నామని అన్నారు.ఏ ప్రభుత్వమైనా ఏ పార్టీ అయినా బీసీలకు, ఎస్సీలకు,ఎస్టీలకు, వెనుకబడిన ప్రజల గాని మౌలిక సదుపాయాలు గాని ప్రజల అవసరాలు తీర్చడానికి పనిచేయాలి అంతేగాని తమ ఇష్టం వచ్చినట్లు కొందరికి రిజర్వేషన్లు ఇస్తూ కొందరికి రిజర్వేషన్లు ఇవ్వకుండా చోద్యం చేస్తుంటే వచ్చే ఎన్నికలలో బీసీల సత్తా ఏమిటో బ్లూ ఇండియా పార్టీ సత్తా ఎమిటో మీకు చూపిస్తుందన్నారు.గతంలో బిఆర్ఎస్ పార్టీ బీసీలకు రిజర్వేషన్ ఇవ్వకుండా ఉన్న రిజర్వేషన్లు కోత విధిస్తూ 2018 లో 32 శాతం ఉన్నారు రిజర్వేషన్ ని 18 శాతానికి తగ్గిస్తూ జీవో జారీ చేసిందన్నారు.బీసీలను విద్యాపరంగా, ఉద్యోగ పరంగా, సామాజికపరంగా, ఆర్థికంగా,అభివృద్ధి చేయవలసిన బిఆర్ఎస్ పార్టీ బీసీలకు గొర్రెలు,గేదెలు,చాపలు ఇస్తాం అని బీసీలను గతంలోఅవమానపరిచిందన్నారు. దానికి అనుగుణంగా 2023లో బీసీలు అందరు ఏకతాటిపైకి వచ్చి బిఆర్ఎస్ పార్టీని,ప్రభుత్వానికి ఓట్లతో బీసీలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు.మరి నేడు బిజెపి బీసీలపై కపట ప్రేమ చూపిస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన 42శాతం రిజర్వేషన్ లో 10శాతం మతపరమైన రిజర్వేషన్ ఉందని,ముస్లింలకు రిజర్వేషన్ ఉందని అరుస్తూ గగ్గోలు పెట్టిన బిజెపి పార్టీ ఈరోజు 42శాతం బీసీలకు రిజర్వేషన్ ఉందని చిలక పలుకులు పలుకుతుందన్నారు.బిజెపి పార్టీ గానీ బిఆర్ఎస్ పార్టీ గానీ కాంగ్రెస్ పార్టీ గాని బీసీలపై ఏమాత్రం ప్రేమ ఉన్న ఈ మూడు పార్టీలు గవర్నర్ ను కలసి 42శాతం రిజర్వేషన్ మీద సంతకం పెట్టమని గవర్నర్ ను కోరాలంటూ బ్లూ ఇండియా పార్టీ తీవ్రమైన డిమాండ్ చేస్తుందన్నారు.బీసీలపై కపట ప్రేమ నటిస్తూ రిజర్వేషన్ ఏమాత్రం తగ్గిన ఈ మూడు పార్టీలకు రాబోయే ఎన్నికలలో (2029 ఎన్నికలలో) తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని అన్నారు.


# ఎమ్మెల్యే మల్లారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ వార్డు సభ్యులు ప్రసాద్‌గౌడ్

జవహర్ నగర్, మేజర్న్యూస్ః మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం మ్మెల్యే చామకూర మల్లారెడ్డికి జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ఎస్ నేతలు విజయ దశమి (దసరా) పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం మాజీ వార్డు సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండకింది ప్రసాద్‌గౌడ్ ఆధ్వర్యంలో బోయిన్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యలయానికి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి బంగారాన్ని అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువ కప్పారు. ఏఎమ్మెల్యే చేయని విధంగా తాను జవహర్‌నగర్‌ను కోట్ల నిధులను ఖర్చు చేసి మాజీ మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీ కార్యకర్తలు తాను చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలిసేలా చేయాలన్నారు. శుభాకాంక్షలు తెలిపినవారిలో నాయకులు బూడిద వెంకటేష్, బొయిన్‌పల్లి



నర్సింహముదిరాజ్, రమేష్‌చారి, బాటిని ఆశోక్‌గౌడ్, రాహుల్ కదం, సుదగాని అశోక్, బాలస్వామి, రమేష్‌చారి తదితరులు పాల్గోన్నారు.


# ప్రధాని నరేంద్ర మోడీ పాలన...కేంద్ర పథకాలకు ఆకర్షితులై బీజేపీలో చేరిక : రవికుమార్ యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : ప్రధాని నరేంద్ర మోడీ.. బీజేపీ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీలో చేరుతున్నారని శేరిలింగంపల్లి బీజేపీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ అన్నారు.ఆదివారం మసీదు బండ, కొండాపూర్ పార్టీ కార్యాలయంలో కూకట్ పల్లి, పాపిరెడ్డి నగర్ డివిజన్ నుంచి ట్రెజరర్ విజయ్ కుమార్ ,బీజేవైఎం నాయకులు వీరేష్ యాదవ్ ల ఆధ్వర్యంలో రవికుమార్ యాదవ్ ,అధ్యక్షుడు బాలు యాదవ్,సమక్షంలో సమక్షంలో బీజేపీలోకి చేరిన వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశ ,రాష్ట్ర అభివృద్ధికి భారతీయ జనతా పార్టీయే సరైనదని గమనించి ఈరోజు యువకులు పెద్ద ఎత్తున పార్టీలో చేరినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ దేశం కోసం, ధర్మం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వాన్ని మనందరం బలపరిచి రేపు రానున్న రోజుల్లో నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగిరే విధంగా కష్టపడి పని చేయాలని సూచిస్తూ నూతనంగా ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా మురళి యువ మోర్చా అధ్యక్షులుగా రవి కుమార్ నియమితులైనందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని రవి కుమార్ యాదవ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్ , కవితా ,పవన్ పార్టీలో చేరిన వారు ప్రేమ్, కార్తీక్, హరీష్ శేఖర్, ప్రేమ్, శివ ,భాను, వంశీ ,యశ్వంత్, వినయ్ ,రాము చందు ,విక్కీ, సాయి ప్రణవ్, నవీన్. తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటున్నా శంభీపూర్ క్రిష్ణ : ఎమ్మెల్యే వివేకానంద





దుండిగల్ మేజర్ న్యూస్ : నిరంతరం ప్రజలకు అందు బాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారంలో ముందుంటు శంభీపూర్ క్రిష్ణ రాజకీయ రంగంలో మునుముందు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎమ్మెల్యే వివేకానంద ఆకాంక్షించారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పుట్టినరోజు సందర్భంగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ విప్ కేపీ వివేకానంద్ ని పూలే బొకే ఇచ్చి కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంభీపూర్ క్రిష్ణని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గాదేవి అమ్మవారి శోభాయాత్ర



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వివిధ ప్రాంతాల్లో వివిధ అసోసియేషన్ సభ్యులు వారి ఆధ్వర్యంలో ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని యువతకు తెలియజేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు, అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్క్ క్లినిక్స్ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్లలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్క్ క్లినిక్ హాస్పిటల్ ను ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్ , మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయి బాబా లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రవీందర్ రావు, మోహన్ గౌడ్, నాయకులు రామ్మోహన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మిరియాల రాఘవరావు, మంత్రిప్రగడ సత్యనారాయణ, విష్ణు వర్ధన్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి ఆపరేషన్‌కు రెండో విడత ఎంపిక



కొంపల్లి మేజర్ న్యూస్ : బోయిన్పల్లి 119 డివిజన్ లో గత 22.09.2025 నాడు అస్మత్ పెట్ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత కంటి అద్దాలు, నేత్ర శస్త్ర చికిత్స శిబిరం నిర్వహించారు. కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సహకారంతో, మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో (ఓమెన్ చండి ఫౌండేషన్ హైదరాబాద్) వారి ఆధ్వర్యంలో ఆరోజు ఎంపికైన 25 మందిని ఆదివారం పుష్పగిరి ఆసుపత్రికి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు ఉచిత కంటి అద్దాలు, నేత్ర శస్త్ర చికిత్స శిబిరం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు.

# మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి



**- మాదకద్రవ్యాల వ్యతిరేక రన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్**



హైదరాబాద్, మేజర్ న్యూస్ : మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో ఇంటర్ మెడికల్ కాలేజ్ ఫెస్ట్ 'అనాస్టమోజ్ - 2025'లో భాగంగా 'మాదకద్రవ్యాలను నిరోధించండి' పేరుతో బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ వద్ద నిర్వహించిన రన్‌ను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'మాదకద్రవ్యాలపై అవగాహన, దాని వినాశకర ప్రభావంపై చైతన్యపరచాలని మనం ప్రతిజ్ఞ చేశాం. ఇలాంటి అర్థవంతమైన మాదకద్రవ్య వ్యతిరేక అవగాహన రన్‌ను నిర్వహించిన అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చేసిన ముఖ్యమైన కార్యక్రమాలలో ఈ మాదకద్రవ్య దుర్వినియోగాన్ని నిరోధించేందుకు ఒక చట్టం చేశాం. యువత, తదుపరి తరం వ్యసనాల బారిన పడతారనే ఆందోళన మాకు కలిగింది. తమ పిల్లలు తప్పుదోవ పట్టడంళల చూసి నిశ్శబ్దంగా బాధపడే తల్లిదండ్రుల పరిస్థితి మనసును కలచివేస్తోంది. అందుకే ఈ చట్టం చేశాం. ప్రధానమంత్రి 'నశా ముక్త్ భారత్' (మాదకద్రవ్య రహిత భారత్) కార్యక్రమం స్ఫూర్తిగా.. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఈ ముప్పును కఠిన చర్యలతో సమూలంగా నిర్మూలించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అయితే, ప్రభుత్వ చర్యలతోనే ఇది సాధ్యం కాదు, ఈ పోరాటం సమాజం మొత్తం కలిసి కట్టుగా బాధ్యత తీసుకుని ముందుకు వచ్చినప్పుడే విజయం సాధించగలం' అని తెలిపారు. చాలా మంది యువకులు మాదకద్రవ్యాలు తాత్కాలికంగా ఒత్తిడిని తగ్గిస్తాయని, కష్టాలను మరిచే మార్గమని భావిస్తారన్నారు. కానీ ఆ తాత్కాలిక ఉపశమనం చివరికి జీవితాన్ని నాశనం చేస్తుందన్నారు. భవిష్యత్తును, కుటుంబాలను నాశనం చేస్తుందని పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలోనే కాకుండా, ముఖ్యమైన సామాజిక సమస్యలపై దృష్టి పెట్టినందుకు అపోలో హాస్పిటల్స్‌కు అభినందనలు తెలిపారు. ఈ రోజు ఈ మహత్తర కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు శుభాకాంక్షలు చెప్పారు. 'ఈ యజ్ఞాన్ని ఇక్కడితో ఆపకండి, మీ స్నేహితులతో మాట్లాడండి, సోషల్ మీడియా ద్వారా అవగాహన పెంచండి, మాదకద్రవ్య వ్యతిరేక వాలంటీర్లుగా మారండి, ఎక్కడైనా ఇలాంటి కార్యకలాపాలు గమనిస్తే ధైర్యంగా తెలియజేయండి. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి ఇచ్చిన మాదకద్రవ్య వ్యతిరేక సందేశాన్ని మనందరం ఒకే స్వరంతో వినిపిద్దామని' తెలిపారు. ఈ రోజు మాత్రమే కాదని, భవిష్యత్ వైద్యులుగా, మానవత్వం, కరుణతో మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి జీవితాలను అంకితం చేయాలని పిలుపునిచ్చారు. రవాణా శాఖ తరఫున ఒక విషయాన్ని గుర్తు చేయదలుచుకున్నాను.. మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎక్కువ సార్లు పట్టుబడిన వారి డ్రైవింగ్ లైసెన్స్ జీవితాంతం రద్దు వంటి శిక్షలు తప్పవన్నారు. మనమంతా ఆరోగ్యకరమైన, సురక్షితమైన, మాదకద్రవ్య రహిత తెలంగాణ నిర్మాణానికి కృషి చేద్దామని పేర్కొన్నారు.

# కార్మికుల హక్కుల రక్షణకై బలమైన పోరాటాలు నిర్మించాలి

**ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు డా. జి. సంజీవ రెడ్డి**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేశంలోని కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్రంలోని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ గ్రూపులకు అనుకూలంగా తీసుకువచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లను రద్దు చేయాలనీ, కార్మికుల ప్రయోజనాలను, హక్కుల రక్షణకై అప్పటి కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ బలమైన పోరాటాలు నిర్మించాలని ఐ.ఎన్.టి.యు.సి జాతీయ అధ్యక్షులు డా. జి. సంజీవ రెడ్డి కోరారు. ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు,హెచ్‌ఎండబ్ల్యూఎస్ %డ% ఎస్.బి ట్రేడ్ యూనియన్స్ జేఏసీ చైర్మన్ మొగుళ్ళ రాజిరెడ్డి నేతృత్వంలో నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, జేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు టిజెఈయు ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర రాజ్, అల్లి శ్రవాన్ కుమార్, ఎండీ జాంగిర్, ఈ.చంద్రశేఖర్, రమణారెడ్డి, బి.దేవేందర్, ఎం.రాజా, కె.ఆనంద్ రెడ్డి, ఎం.రాంచేందర్, బి.శంకర్ ప్రకాష్, హాసిం, సి.రాజు, శ్రీనివాస్ యాదవ్, వినోద్ గౌడ్, గౌస్ పాషా, మొగుళయ్య, రంగయ్య, యాదయ్య గౌడ్ తదితరులు హైదరాబాద్, బర్కత్ పుర లోని డా. జి. సంజీవ రెడ్డి నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలసి శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డా. జి. సంజీవ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక ఆర్థిక విధానాలు, కార్మిక వ్యతిరేక విధానాల వల్ల ఉద్యోగుల వేతనాలు తగ్గుతున్నాయని, పని గంటలు పెరుగుతున్నాయని, కానీ కార్పొరేట్ల లాభం అంతులేకుండా పెరుగుతోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాజీలేని ఉద్యమాలు చేస్తూ కార్మికుల ప్రయోజనాలను కాపాడే బాధ్యత ఐ.ఎన్.టి.యు.సి దేనని అయన చెప్పారు. జలమండలిలో ఇటీవల జరుగుతున్నటువంటి పరిణామాలు, గుర్తింపు సంఘం ఎన్నికలు, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న అనేక కార్మికుల సమస్యలను డా. జి. సంజీవ రెడ్డి దృష్టికి మొగుళ్ళ రాజిరెడ్డి తీసుకెళ్లారు. జలమండలి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరానికి కృషి చేస్తానని డా. జి. సంజీవ రెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# హైదరాబాద్‌లోని షేర్ టీను ప్రారంభించిన డైరెక్టర్ సుకుమార్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ప్రపంచ ప్రఖ్యాత తైవాన్ కి చేందిన తైవానికి బోబా టీ బ్రాండ్ హైదరాబాద్ లో అందుబాటులోకి రావడం చాలా సంతోషంగా ఉందని ప్రముఖ సినీ దర్శకుడు సుకుమార్ అన్నారు. షేర్ టీ, హైటెక్ సిటీలోని ఇనోర్బిట్ మాల్‌లో భారతదేశ మొదటి అవుట్‌లెట్ ను దర్శకుడు సుకుమార్ తో పాటు మేనేజింగ్ పార్టనర్స్ ప్రవీణ్, అరుణ్, వికాస్, తేజ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దర్శకుడు సుకుమార్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. చిన్నపిల్లలు ఎంతగా ఇష్టపడి తీసుకునే బోబాటి.... షేర్ టీ పేరుతో హైదరాబాద్లో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని సినీ దర్శకుడు సుకుమార్ తెలిపారు. విదేశాల్లో ఈ బోబాటీని తీసుకునేందుకు చిన్న పిల్లలతో క్యూలైన్లో నిలబడడం ఎన్నో దేశాల్లో చూశానని%ా% అమెరికాలో కూడా ఈ బ్రాండ్ కి మంచి డిమాండ్ ఉందని ఆయన తెలిపారు. తైవాన్ దేశానికి సంబంధించిన అథేంటిక్ రుతులతో ప్రత్యేకంగా తైవాన్ టెక్నీషియన్ తీసుకువచ్చి మరి హైదరాబాద్లో షేర్ టీ ప్రారంభించడం నిర్వాహకులను అభినందించారు. విదేశాల్లో సినిమాలకు షూటింగ్లోకి వెళ్ళినప్పుడు తాను ఎన్నో సార్లు ఈ బోబాటీ ని సేవించానని%ా%చిన్నారులకు ఇది ఎంతగానో ఇష్టమైన స్పాట్ గా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో కొత్తగా ప్రారంభించబడిన ఈ అవుట్‌లెట్, షేర్ టీ యువత ప్రతిబింబించే శక్తివంతమైన, సమకాలీన వాతావరణాన్ని అందిస్తుంది మరియు నాణ్యతపై దృష్టి పెడుతుంది. భారతదేశంలో, ముఖ్యంగా నగరంలోని డైనమిక్ యువతలో పెరుగుతున్న బబుల్ టీ సంస్కృతిని తీర్చడం ఈ బ్రాండ్ లక్ష్యం అని మేనేజింగ్ పార్టనర్స్ అన్నారు. షేర్ టీ హైదరాబాద్ నగరం నడిబొడ్డున తాజా పదార్థాలతో మరియు అంతర్జాతీయ కేఫ్ అనుభవాన్ని కోరుకునే టీ ప్రియులకు కొత్త గమ్యస్థానంగా ఉంటుందని హామీ ఇచ్చింది.

## నగరంలో ది హౌస్ ఆఫ్ కోయిలాను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ




సోమాజిగూడ/మేజర్ న్యూస్: నగరం లోని కాకతీయ హిల్స్ రోడ్ నెం 11 లోని అలంగీర్ మసీదు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ది హౌస్ ఆఫ్ కోయిలా %-% కిచెన్, కేఫే, అండ్ బేక్ హౌస్' ను తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (%ూూజ%) చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, టీపీసీసీ జనరల్ సెక్రటరీ, మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ %-% వినూత్నంగా ఫుడ్ లవర్స్ కోసం "కిచెన్, కేఫే, బేక్ హౌస్‌ను ఒకేచోట ఏర్పాటు చేయడం ఎంతో సౌలభ్యంగా ఉంటుందన్నారు. విభిన్న రుచులకు ఫుడ్ హబ్‌గా పేరున్న గ్రేటర్ సిటీ లో ది హౌస్ ఆఫ్ కోయిలా అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. 'ది హౌస్ ఆఫ్ కోయిలా' డైరెక్టర్ పి. రేవతి మాట్లాడుతూ %-% "శాకాహార, మాంసాహార దక్షిణ భారత వంటకాలతో పాటు పిజ్జాలు, పేస్ట్రీలు, తాజా బ్రెడ్‌లు, కేకులు, ఆర్టిసనల్ కాఫీలు, ఐస్ క్రీమ్‌లు, డెజర్ట్‌లు ఇంకెన్నో ఇక్కడి ప్రత్యేకమన్నారు. కార్పొరేట్ లంచ్‌లకు, పార్టీ ఆర్డర్లు, ప్రత్యేకంగా ప్లాన్ చేసిన ఫుడ్ ఎక్స్‌పీరియన్స్‌లు కూడా ఇక్కడ లభిస్తాయని తెలిపారు.

## 'మనోవిహారి' అనువాద కవిత్వం ఆవిష్కరణ!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : పసుపులేటి దినకరరావు ఆంగ్లంలో రచించిన 'ఇకోస్ ఆఫ్ లైఫ్'కవిత్వాన్ని తెలుగులోకి కస్తూరి రాజశేఖర్ 'మనోవిహారి' పేరుతో స్వేచ్ఛానువాదం చేసారు.ఈ పుస్తకావిష్కరణసభ త్యాగరాయగానసభలో జరిగింది.ఈ రచయితలతో పాటు డా.పత్తిపాక మోహన్, వారణాశి వేంకట కృష్ణమూర్తి, కస్తూరి నాగేశ్వరరావు అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని 'కిన్నెర' మద్దాళి రఘురామ్ నిర్వహించారు. నాలుగేళ్ళపాటు రాసుకున్న ఈ కవిత్వాన్ని కస్తూరి రాజశేఖర్ 2సంవత్సరాల్లో అనువాదాన్ని పూర్తిచేసారని పసుపులేటి పేర్కొన్నారు. అనువాద రచనలో మంచి కవిత్వం గుభాళింపు కన్పించిందని ఆయన అభినందించారు.ఆంగ్ల అనువాదం తెలుగులోకి రావాడం ఆనందంగా ఉందన్నారు.ఈ కవిత్వం ఆత్మ నైవేద్యమని కస్తూరి రాజశేఖర్ పేర్కొన్నారు .పుస్తక రచనకు స్ఫూర్తినిచ్చిన వదినమ్మ విజయలక్ష్మికి ఈ కవిత్వాన్ని కవి రాజశేఖర్ అంకితమిచ్చారు.దైవం-సృష్టి, తొలిప్రేమ-అనుబంధం, అన్వే షణ -వేదన, అనుభవం-విజ్ఞత,వృద్ధక్యం-మరణం..ఇలా 5 శీర్షికలతో 108 కవితలు సంపూర్ణ మానవ జీవన చైతన్యాన్ని వివరిస్తూ ఈ కవిత్వ రచన సాగటం విశేషం!!



కూకట్ పల్లి నియోజకవర్గంలోని ప్రజలందరికీ అమ్మవారి కృపతో ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని కూకట్ పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా కోరారు. కెపిహెచ్బీ కాలనీ ఫోర్త్ ఫేస్ లో శివదళ్ యువసేన దసరా సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారు శరనావరాత్రులు పూర్తి చేసుకొని నిమజ్జనం మహోత్సవ కార్యక్రమానికి సతీష్ అరోరా పాల్గొని పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజేష్ రాయ్, విశ్వనాథ్, ఏ వి కె కృష్ణ, వినయ్, శివ, అనిల్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తులో ఇంటికి జరిగే నష్టాలకు వాస్తు శాస్త్రం ఏం చెబుతుంది



## కృష్ణాదిశేషు వాస్తు నిపుణులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ప్రతి సంవత్సరం అక్టోబర్ మొదటి సోమవారం ప్రతి ఒక్కరికి ఇల్లు అనే ది ప్రాథమిక హక్కుగా భావించి ప్రపంచ వ్యాప్తంగా నివాస దినోత్సవం జరుపుకోవడానికి 1985 సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి నిర్ణయం తీసుకుంది. ఆ క్రమంలో ఇళ్ల నిర్మాణంలో ఆధునికతతో పాటు సంప్రదాయ పద్ధతిలో మార్పులు – చేర్పులు విశ్లేశించుకోవడం కొత్త ఆవిష్కరణల కోసం ఇంజనీరింగ్ నిపుణులు ప్రముఖులు వాస్తు పండితుఉలు ప్రయత్నించడం కద్దు. ఆ క్రమంలో ఇటీవల ఎడతెరిపి లేని బారీ వర్షాల ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రముఖ వాస్తు శాస్త్ర నిపుణులు ఎఫ్.సి.ఐ విశ్రాంత ఇంజనీర్ కృష్ణాదిశేషు పెంటపాటి మాటల్లో ప్రతి వ్యక్తికి అత్యంత అవసరాలలో మొదటిది ఇల్లు. ఆ ఇల్లనేది తలదాచుకోవడానికే కాక తనకు తను ఉండే ఇంటికి తనకు తన కుటుంబానికి శాశ్వత చిరునామా బ్రధతతో పాటు ప్రకృతిలో సంభవించే విపత్తులనుంచి రక్షణ కోసం ఇల్లు ఒక ఉక్కు కవచం లాంటిది. అంతటి ప్రాధాన్యత కల్గిన ఇంటికి తుఫానులు వరదలు భారీ వర్షాల వల్ల కూలడం లేదా ఇళ్లలో నీరు చేరడం లాంటి కష్టాలు రాకూడని ఇల్లు కట్టుకోవడానికి ఎటువంటి స్థలాలు ప్రాంతాలు అనుకూలించునో వాస్తు శాస్త్రంలో చెప్పబడింది. కొండలు, గుట్టల అంచున ఇళ్లు కట్టుకోవడం ప్రమాదాలు పొంచి ఉన్నట్లే ఎంతో ప్లానింగ్‌తో ఇళ్లుకటినా ఏదో ఒక నాఉ కొండచరియలు పడి ఇళ్లు పునాదులతో సహా కనుమరుగవుతాయి. అలాగే చుట్టు ఎత్తుగా ఉండి మధ్యలో లోతుగా ఉన్న ప్రాంతాలలో ఇళ్లు కట్టుకోవడం కూడా వాస్తు రీత్యా నిషిద్ధం. ఎడతెరిపి లేని వర్షాలు పడ్డప్పుడు వరదలు, తుఫానులు వచ్చినపుడు ఆ ప్రాంతం నీటితో నిండి ఇళ్లు కొంతబాగమో లేదా పూర్తిగా మునగడం చూస్తుంటాము. అంతేకాదు ఇంటి కట్టుబడుడులు పునాదులు బలహీనపడే ప్రమాదం ఉంది. చెరువులు కుంటల చుట్టుప్రక్కల ఇళ్లు కట్టుకోవడం అనుకూలం కాదని వాస్తు చెబుతుంది. భారీ వర్షాల వల్ల చెరువులు కుంటలతో పాటు పరిసర ప్రాంతాలు నిటితో నిండి అవస్తల పాలుచేస్తాయి. నదులు, వాగులు ఇరుప్రక్కల ఇంటి నిర్మాణాలు తగదు. కుండపోత వర్షాలు తుఫానుల వలన నదులు, వాగులు నిండినపుడు, పొంగినపడు ఇరు ప్రక్కల ఇళ్లు లోతట్టు ప్రాంతాలలో నీరు చేరడం కట్టుకున్న ఇళ్లకు ప్రమాద హెచ్చరికే. అదే విధంగా దేవతావృక్షాలుగా భావించే మఱ్రిచెట్టు, రావిచెట్టు, వేపచెట్లు బలిష్టంగా ఉండడం వల్ల దగ్గరలోగాని,చుట్టుపక్కల గాని నివాసాలకు హానీ చేస్తాయని వీటి కొమ్మలు కాండంతో పాటు వేళ్లు చుట్టుపక్కల విస్తరించి దగ్గరలో ఉన్న ఇళ్ల పునాదులను నిర్వీర్యం చేస్తాయని అందువల్ల ఇళ్లు శ్రేయస్కారం కాదని పండితులు, పెద్దల అభిప్రాయం. దేవాలయాల పరిసర ప్రాంతాలలో దేవాలయాల గోపురం నీడకు పడనంత దూరంగా ఉండాలని శాస్త్రం చె బుతుంది. స్మశానాలు, మురికి కాలువలకు దగ్గర నివాసరం మానసిక ఆరోగ్య సమస్యలకు గురి చేస్తుంది. మట్టినింపిన బావులు, గుంటలలో ఇళ్లు కట్టుకోవడం ప్రమాద సూచికనే. ఏదైనా కానీ లక్షలు,కోట్లు పోసి ఇంటిస్థలాలు, కట్టిన ఇల్లు కొనేముందు వాస్తు శాస్త్ర నిపుణులు, ఇంజనీర్ల సలహాలు, సూచనలు మేలు చేస్తాయని

# బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు 'పింక్ విక్టరీ రన్ 2025'ను నిర్వహించిన కేర్ హాస్పిటల్స్




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి:రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు, ముందస్తు గుర్తింపు ప్రాముఖ్యతను తెలియజేయడానికి కేర్ హాస్పిటల్స్, రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీ హిల్స్‌తో కలిసి నెక్లెస్ రోడ్‌లోని జలవిహార్‌లో 'పింక్ విక్టరీ రన్ 2025'ను నిర్వహించింది .ఈ కార్యక్రమంలో ఆరోగ్య నిపుణులు,ఫిట్‌నెస్ ప్రియులు, రొమ్ము క్యాన్సర్ నుండి కోలుకున్న మహిళలు ,అలాగే ఈ సందేశాన్ని మద్దతు ఇవ్వడానికి వచ్చిన వందలాది మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కేర్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్, అసోసియేట్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ గీతా నాగశ్రీ, జూబ్లీ హిల్స్ రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రోటేరియన్ రామ్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి రోటేరియన్ శ్రీనివాస్, నిమ్స్ కార్డియాలజీ హెడ్ డాక్టర్ అమరేష్ రావు, కేర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ నీలేష్ గుప్తా, సేవా ఫౌండేషన్ డాక్టర్ మమత త్రివేదిలి మరియు రన్నర్, ఫిట్‌నెస్ కోచ్ జగన్ కలిసి ప్రారంభించారు. వీరు అందరూ పాల్గొనేవారిని ఉత్సాహపరుస్తూ, బ్రెస్ట్ కేన్సర్‌పై అవగాహన పెంచడం, నిరంతర స్క్రీనింగ్ చేయించుకోవడం ముందస్తు గుర్తింపు ద్వారా ప్రాణాలను కాపాడుకోవడం ఎంత ముఖ్యమో తెలిపారు. ఈ సందర్భంగా కేర్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్, అసోసియేట్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ గీతా నాగశ్రీ మాట్లాడుతూ,"రొమ్ము క్యాన్సర్‌ను ముందు గానే గుర్తిస్తే చికిత్స చాలా సులభం అవుతుంది .మహిళలు అవగాహన పెంచుకోవడం,క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయించుకోవడం వలన అధునాతన దశలో క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి. పింక్ విక్టరీ రన్ వంటి కార్యక్రమాల ద్వారా మహిళల్లో అవగాహన పెంచి, వారి ఆరోగ్యంపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించడమే మా ఉద్దేశ్యం" అని తెలిపారు. ఈ కార్యక్రమం బలం, ఆశ స్ఫూర్తిని ప్రతిబింబించింది. రొమ్ము క్యాన్సర్‌ను జయించిన అనేక మంది మహిళలు ఈ పరుగులో పాల్గొన్నారు. కోలుకునే ప్రయాణంలో వారి ధైర్యం,దృఢ సంకల్పం అందరికీ ప్రేరణగా నిలిచింది.పింక్ విక్టరీ రన్ 2025 కార్యక్రమం ద్వారా కేర్ హాస్పిటల్స్, రోటరీ క్లబ్, సేవా ఫౌండేషన్ కలిసి మహిళల ఆరోగ్యం, క్యాన్సర్ అవగాహన, నివారణ ఆరోగ్య సంరక్షణపై తమ ఉమ్మడి నిబద్ధతను చూపించాయి.

## ఎన్జీఓస్ కాలనీలో ఆకట్టుకున్న శ్రీ కృష్ణ విజయం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ, శ్రీమహావీర్ యూత్ అసోసియేషన్ ఎన్జీఓస్‌కాలనీ వారి సహాయ సహకారాలతో శ్రీ పంపన లక్ష్మీ దేవి, ముసలయ్య సాంస్కృతిక సంస్థ ఎన్జీఓస్‌కాలనీ వారి ఆద్వర్యంలో సెప్టెంబర్ 29వ తేదీ సోమవారం సాయత్రం శ్రీ కృష్ణ విజయం పద్య నాటక ప్రదర్శన జరిగింది. స్వర్గీయ సి.వి. రామారావు రచించిన నాటక ప్రదర్శనకు నిర్వహణ, దర్శకత్వం పంపన వెంకటేశ్వర్‌రావు, కూర్పు, రంగస్థల అనుసరణ, నిర్వహణ, దర్శకత్వ పర్యవేక్షణ వి. సూర్యప్రకాష్ లు వ్యహరించిన ఈ నాటకంలో శ్రీ కృష్ణుడుగా పంపన వెంకటేశ్వర్‌రావు, సత్యభామగా సురభిజ్యోతి, నరకాసురుడుగా వి. సూర్యప్రకాష్, చిక్కాసురుడుగా ఎల్. బుగ్గయ్య, శుక్రాచార్యుడుగా వి.బి.జి తిలక్, నారదుడుగా డా. సి.హెచ్. శూలపాణి, దేవేంద్రుడుగా నమఃశివాయ, భాగవత్తుడుగా పంపన కృష్‌వంత్‌లు నటించి మెప్పించారు. నాటక ప్రదర్శనకు హార్మోనియం ఎన్. భాస్కర్‌రావు, పి. మంగపతిరావు, తబల టి. బ్రహ్మం, మేకప్ బి. పరమేష్ అండ్ పార్టీ, దృశ్యబంధనం బి.టి ప్రసాద్, రంగాలంకరణ ఎస్. పుండరీకాక్షుడు లు నిర్వహించి నాటక ప్రదర్శన జనరంగకంగా జరిగేందుకు కృషి చేశారు.

# దంత సంరక్షణపై అవగాహన

## కేబుల్ బ్రిడ్జ్ వద్ద వాకథాన్ రన్




సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఇండియన్ ఆర్థోడాంటిక్స్ సొసైటీ ఆధ్వర్యంలో దంత సంరక్షణ, దంతాల సమస్యలు, వంకర పళ్ల ట్రీటెమెంట్ ఆవశ్యకతను తెలియజేస్తూ అవగాహన వాకథాన్ వంకర దంతాలు, తప్పు దవడ అమరిక (అతివ్యాప్తి చెందిన, వక్రీకృతమైన, ఖాళీ దంతాలు) ఉన్నప్పుడు ఆర్థోడాంటిక్ చికిత్స అవసరం అన్నారు ఆర్తడంటిస్ట్రీ స్పెషలిస్ట్ లు. గ్రహణం పట్టిన వారికి, పేద ప్రజలకు, గ్రామీణ ప్రజలకు ఉచితంగా దంత వైద్యం అందించేందుకు ఇండియన్ ఆర్థోడాంటిక్స్ సొసైటీ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించానున్నారనీ వెల్లడించారు.ఇండియన్ ఆర్థోడాంటిక్స్ సొసైటీ అధ్యక్షుడు డా. పునీత్ బాత్రా, గౌరవ కార్యదర్శి డా. సంజయ్ లాభ్,ఇండియన్ ఆర్థోడోంటిక్ సొసైటీ మాజీ అధ్యక్షుడు డా. గిరిశ్ ప్రెజిడెంట్ తోపాటూ.. హైద్రాబాద్ ఆర్థోడాంటిక్స్ స్టడీ గ్రూప్ లో కన్వీనర్స్ డా. శుభకర్ రావు,డా, ఇరిస్టర్,డా. అనిరుధ్, పాటు పలువురు డెంటిస్ట్ స్పెషలిస్ట్ లు పాల్గొన్నారు.

# శ్రీ దేవీ నవరాత్రుల సందర్భంగా ఆహూతులను ఆకట్టుకున్న శ్రీ కృష్ణ రాయబారం నాటక ప్రదర్శన





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ, విజయదుర్గ యూత్ అసోసియేషన్ వనస్థలిపురం వారి సహకారంతో, ఎన్జీఓస్‌కాలనీ శ్రీ సాయి కళా స్రవంతి కళాకారులచే శ్రీ కృష్ణ రాయబారం నాటక ప్రదర్శన జరిగింది. నాటకంలోని రుక్మిణి, శ్రీ కృష్ణ ప్రణయ ఘట్టం, శయన దృశ్యాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. స్వర్గీయ తిరుపతి వెంకట కవులు రచించిన ఈ నాటక ప్రదర్శనకు పంపన వెంకటేశ్వర్‌రావు నిర్వహణ, దర్శకత్వం వహించారు. రంగస్థల అనుసరణ, కూర్పు, నిర్వహణ, దర్శకత్వం పర్యవేక్షణ వి. సూర్యప్రకాష్ అందించారు. గత నెల 30వ తేదీ మంగళవారం సాయంత్రం విజయదుర్గ యూత్ అసోసియేషన్ వారి దేవీ నవ రాత్రి కళా వేదికపై జరిగిన ఈ నాటకంలో శ్రీ కృష్ణుడుగా పంపన వెంకటేశ్వర్‌రావు, రుక్మిణిగా సురభిజ్యోతి, బలరాముడుగా వి. సూర్యప్రకాష్, సాత్వికి గా వి.బి.జి తిలక్, దుర్యోదనుడుగా బి.టి ప్రసాద్, అర్జునుడుగా నమఃశివాయ, భటుడుగా ఎల్. బుగ్గయ్య, అభిమాన్యుడుగా పంపన కృష్‌వంత్‌లు నటించి ప్రేక్షకులను మెప్పించారు. నాటకానికి హార్మోనియం ఎన్. భాస్కర్‌రావు, పి. మంగపతిరావు, తబల టి. బ్రహ్మం, మేకప్ బి. పరమేష్ అండ్ పార్టీ, దృశ్యబంధం టి.టి ప్రసాద్, రంగాలంకరణ త్రిమూర్తులు, ఎస్. పుండరీకాక్షుడు, లైట్స్ అండ్ సౌండ్ బాబుసౌండ్స్ వారు అందించారు. నాటక ప్రదర్శన అనంతరం నిర్వాహకులు కళాకారులను ఘనంగా సత్కరించారు.

## జ్ఞాన సరస్వతి దేవాలయంలో ఆహుతులను అలరించిన హరిశ్చంద్ర పౌరాణిక పద్య నాటక ప్రదర్శన




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః దసరా శరన్నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా జ్ఞాన సరస్వతి దేవాలయం ముషిరాబాద్ లో జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సెప్టెంబర్ 22న రజన్య ఆర్ట్స్ వనస్థలిపురం వారి ఆధ్వర్యంలో తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ వారి సహాయ సహకారాలతో హరిచంద్ర పౌరాణిక పద్య నాటకం అద్భుతంగా ప్రదర్శించబడింది. దేవాలయ ధర్మాధికారి కళా జనార్దనమూర్తి కళాకారులందరిని సన్మానించి అంతరించిపోతున్న కళలను భవిష్యత్ తరాల వారికి తెలియజేయాలనే సదుద్దేశ్యంతో జరుగుతున్న ఈ సాంస్కృతిక కార్యక్రమాల్ని అందరూ ఆదరించాలని కోరుతు కళాకారులను సత్కరించారు. నాటక ప్రదర్శనలో హరిశ్చంద్ర పాత్రధారి డాక్టర్ చింతలపాటి శూలపాణి, చంద్రమతి పాత్రధారి శ్రీ మతి రాజని, కళాలోహితుడు పాత్ర ధారి శ్రీపాద, శంకరుని పాత్రలో డాక్టర్ మయుఖ అద్భుతంగా నటించారు. ఆహార్యం బాపనపల్లి వెంకటస్వామి, సంగీతం రామక్రిష్ణలు అందంచారు. సంస్థ అధ్యక్షురాలు అయిన రాజన్య మాట్లాడుతూ పౌరాణిక పద్య నాటకాలను వచ్చే తరం వారు కూడా ఆదరించాలనే సంకలపంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తు అందరి సహకారాలు కావాలని కోరారు. కళాకారులందరిని పూల మాలలు,శాలువాలతో అధ్యక్షుల వారు సన్మానించారు.

## బ్రహ్మోత్సవాల్లో..!!



తిరుమల వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలో గాంధీ నగర్ చిక్కడపల్లి – గురువు కురుగంటి రాధిక బృందం పాల్గొనడం విశేషం!శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం నృత్య రూపాకాన్ని ప్రదర్శించారు.కురుగంటి రాధిక – వెంకటేశ్వర స్వామి/ శ్రీదేవిగా కుందనిక /భూదేవిగా ప్రియాంక /అన్నమయ్యగా సాయి కీర్తన/రిషిక శ్రేయ ఆద్య కీర్తన అభిజిత సహస్ర ఐశ్వర్య రీతిక –ఈ నృత్య రూపకంలో పాల్గొన్నారు.

# పాలస్తీనా సంఘీభావ ర్యాలీని జయప్రదం చేయండి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 7న హైదరాబాద్ వీఎస్టీ నుండి ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వరకు జరిగే పాలస్తీనా సంఘీభావ ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో పీడీఎస్యు జాతీయ నాయకులకు పి.మహేష్, ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి అశోక్, ఎస్ ఐ ఓ రాష్ట్ర నాయకుడు అబ్జర్ లు మాట్లాడుతూ, పాలస్తీనా సాలిడారిటీ కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 7న జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని పాలస్తీనా దేశానికి సంఘీభావం తెలపాలని కోరారు. గత రెండు సంవత్సరాలుగా అమెరికా దేశం ప్రోద్బలంతో ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రజల జాతి హననానికి పాల్పడుతుందన్నారు. దుర్మార్గంగా పాలస్తీనా దేశంపై దాడులు చేస్తూ వేలాది మంది చిన్నపిల్లలను, మహిళలను టార్గెట్ చేసి చంపివేస్తుందన్నారు. ఆకలిని ఆయుధంగా మలచి లక్షలాదిమంది పాలస్తీనా ప్రజలను చంపి వేస్తుందన్నారు. అనేక స్వచ్ఛంద సంస్థలు, దేశాలు స్వచ్ఛందంగా ఆహారాన్ని పాలసీమ ప్రజలకు అందించడానికి ప్రయత్నిస్తున్న కూడా అవి వాటికి అందకుండా కుట్రలు చేస్తుందన్నారు. ఆకలి తీర్చుకోవడానికి బయటకు వస్తున్న ప్రజల మీద కూడా దాడి చేస్తూ అమానవీయంగా వ్యవహరిస్తుందన్నారు. హాస్పిటల్స్, ప్రార్థన మందిరాలు, జర్నలిస్టులు, డాక్టర్లు తమ సామాన్య జనంపై బాంబులతో విరుచుక పడుతుందన్నారు. ఇది ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. ఇజ్రాయిల్ పాలస్తీనా భూభాగాన్ని అక్రమంగా ఆక్రమించడమే కాకుండా నేడు పాలసీన దేశాన్ని కబళించేందుకు యతనిస్తుందన్నారు.అమెరికా దేశం దాని ఆర్థిక సంక్షోభం నుండి బయటపడడానికి ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల మధ్య కృత్రిమ యుద్ధాలను సృష్టిస్తుందన్నారు. ప్రజలు అమెరికా ఇరాక్ సామ్రాజ్యవాద, యుద్ధ ఉన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా శాంతిని నెలకొల్పాలని, పాలస్తీనా దేశానికి సంఘీభావంగా ఇప్పటికే అనేక దేశాల్లో లక్షలాదిమంది ప్రజలు బయటికి వచ్చి తమ గలాన్ని వినిపిస్తున్నారన్నారు. హైదరాబాదులో కూడా అక్టోబర్ 7న వీఎస్టీ నుండి ఇందిరా పార్క్ వరకు ఉదయం 11 గంటలకు భారీ ర్యాలీ జరుగుతుందని దీనిలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తీగల శ్యామ్, ఆలం, ఫయాం తదితరులు పాల్గొన్నారు.

## ఒక రోజు ఆంకో - ఎయిర్ వే వర్క్ షాప్ నిర్వహించిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ కు చెందిన ఆంకో అనస్థీషియా విభాగం వారు నేడు ఒక రోజు పాటూ ఆంకో ఎయిర్ వే వర్క్ షాపు నిర్వహించారు. రాష్ట్రంలోని పలు ప్రదేశాల నుండి వచ్చిన అనస్థీషియాలజిస్టులు పాల్గొన్నా ఈ వర్క్ షాపులో క్యాన్సర్ పేషెంట్లలలో ఎయిర్ వే నిర్వహణకు అందుబాటులోనికి వచ్చిన అత్యాధునిక సాంకేతిక విజ్ఞానాన్ని అందరికీ అందించడానికి వీలుగా శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు. డా. బసంత కుమార్ రయాని, హెడ్ మరియు ఛీఫ్ కన్సల్టెంట్ అనస్థీషియాలజిస్టు, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు డా. ఆసియల్ క్రిస్టోఫర్, కన్సల్టెంట్ అనస్థీషియాలజిస్టు, కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ల నేతృత్వంలో జరిగిన ఈ వర్క్ షాపులో "%చీశీ-ణవయ్%" అనే థీమ్ తో సంక్లిష్టమైన ఎయిర్ వే ఇబ్బందులను ఇబ్బంది లేకుండా నిర్వహించడానికి అవసరమైన తయారీ, ఖచ్చితత్వంతో పాటూ రోగి సంరక్షణ లపై దృష్టి కేంద్రీకరించబడింది. ఈ కార్యక్రమాలలో డా. టియస్ రావు, మెడికల్ డైరెక్టర్, లతో పాటూ డా. బసంత కుమార్ రయాని, హెడ్, ఛీఫ్ కన్సల్టెంట్ అనస్థీషియాలజిస్టు, బసవతారకం



ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు డా. ఆసియల్ క్రిస్టోఫర్, కన్సల్టెంట్ అనస్థీషియాలజిస్టు, కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తో పాటూ ఆంకో అనస్థీషియాలజీ విభాగం కు చెందిన వైద్యులు తో పాటూ రాష్ట్రం లోని పలు ప్రాంతాల నుండి విచ్చేసిన వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఘనంగా మానసిక ఆరోగ్య నవోత్సవాలు

▶▶ మానసిక ఆరోగ్యం బాగుంటేనే దేశం అభివృద్ధి

▶▶ లయన్స్ క్లబ్ 320ఎ డిస్ట్రిక్ట్ గవర్నర్ - డా.జి.మహేంద్ర కుమార్ రెడ్డి




హైదరాబాద్,మేజర్ న్యూస్ : అక్టోబర్ 4 నుంచి 12 వరకు మానసిక ఆరోగ్యం అవగాహన నవోత్సవాలను లయన్స్ క్లబ్320ఎ, ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ 320ఎ డిస్ట్రిక్ట్ గవర్నర్ లి డా.జి.మహేంద్ర కుమార్ రెడ్డి లి తెలిపారు. శనివారం ఉదయం సుందరయ్య పార్క్ లో డా.జి.మహేంద్ర కుమార్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ పి.రమేష్ చంద్రబాబు, లియో చైర్మన్ జి. కృష్ణ వేణి, సుందరయ్య పార్క్ వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ నిరంజన్ రెడ్డి, లయన్ జి.లక్ష్మి, జయశ్రీ, శైలజ, ఉషశ్రీ, డా.హిప్నో పద్మా కమలాకర్, వుమెన్ %డ% చైల్డ్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ సుపర్ వైజర్ కర్నాటక డా. స్పందన, పోస్టర్ను ఆవిష్కరించారు.
డా.జి.మహేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూమానసిక ఆరోగ్యం బాగుంటేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా 100 కోట్లకుపైగా ప్రజలు మానసిక సమస్యలతో బాధపడుతున్నారని, ప్రతి ఏడుగురిలో ఒకరికి ఈ సమస్య ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించిందని తెలిపారు. యువతలో ఆత్మహత్యలు ప్రధాన మరణ కారణమని పేర్కొన్నారు. ఈరోజు మానసిక ఆరోగ్యం పై అవగాహన పెరగడానికి కారణం డా.హిప్నో కమలాకర్ అని అన్నారు . మానసిక ఆరోగ్యం బాగుంటేనే దేశం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎవరో మనల్ని గుర్తించి గజమాల వేయాలని, పక్క వారితో పోల్చుకోవడం తో మానసిక అనారోగ్యం పాలవుతున్నారన్నారు. మనసు మంచిదన్నారు .కానీ మాయమాటలు, కఠినమైన ప్రవర్తనలతో మనసును కలతపరుస్తున్నామని తెలిపారు . గాయపడిన మనసుకు ఓదార్పు అవసరమని అందుకే మానసిక ఆరోగ్యం పై అవగాహన ముఖ్యమన్నారు.మెంటల్ హెల్త్ అవేర్నెస్ కోఆర్డినేటర్ జిల్లా 320 ఏడా.హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ ఈ సందర్భంగా మహిళలు చిట్ చాట్..,మగవారు మనసు సున్నితం, విద్యార్థులు - ఆత్మహత్యలు పై అవగాహన ,చదువు - ఒత్తిడి పై అవగాహన ,ఆటలు - మానసిక ఆరోగ్యం , తల్లిదండ్రులు జన్మ భూమిపై - పిల్లలు విదేశాల్లో ,ఒంటరి వృద్ధులు - మానసిక ఆరోగ్యం, చెత్తతో మానసిక సమస్యలు, విద్యార్థులు - హాస్టల్స్ , ఇంటి పని - ఆఫీస్ పని బ్యాలెన్స్ ,సౌండ్ పొల్యూషన్ తో మానసిక సమస్యలు, మూఢనమ్మకాలు, గర్భిణీ స్త్రీలు మానసిక ఆరోగ్యం ప్రభావం వంటి 12 అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు.
ఈ కార్యక్రమాల ద్వారా సమాజంలో మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన పెంపొందించడం, సమస్యలను గుర్తించడం, పరిష్కార మార్గాలను సూచించడం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. లయన్స్ క్లబ్ 320ఎ ఆధ్వర్యంలో 5వ తేదీన సినియర్ సిటిజన్స్ డే సందర్భంగా ఎవి కాలేజీ, హైదరాబాద్ లో ఉదయం 8గంటల నుంచి 5 గంటల వరకు ఆటలు, పాటలు, డ్యాన్స్ లు కార్యక్రమాలు, కొత్త వారిని కలవడం ఉన్నాయి..సినియర్స్ అందరూ వచ్చి ఎంజాయ్ చేయాలని తెలిపారు.

## వాసవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రూప్ వన్ అభ్యర్థులకు సన్మానం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :వాసవి ఫౌండేషన్ ఫర్ ఎంపవర్మెంట్ (విఎఫ్వీ) ఆధ్వర్యంలో 2025 అక్టోబర్ 5, ఆదివారం నాడు హైదరాబాదు ముషీరాబాద్లోని వాసవి ఆర్య వైశ్య గెస్ట్ హౌస్లో, తెలంగాణ రాష్ట్ర గ్రూప్-1 సేవలకు ఎంపికైన సమాజ సభ్యులను సన్మానించే కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. యువతలో ప్రజాసేవా దృక్పథాన్ని పెంపొందించడం, విద్యా ప్రతిభను ప్రోత్సహించడం , సమాజ అభివృద్ధికి దోహదం చేయడం అనే లక్ష్యాలతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా సీఎం కార్యాలయం ఓ ఎస్ వేముల శ్రీనివాస్, ఇంటిలిజెంట్ ఐజి ఉప్పల శివకుమార్ ఐపీఎస్, రిటైర్డ్ ఐఏఎస్ ఎం. జగదీశ్వర్ (ప్రత్యేక కార్యదర్శి, తెలంగాణ ప్రభుత్వం) హాజరై అభినందనలు తెలిపారు. వి ఎఫ్ ఈ అధ్యక్షుడు కొమరవెల్లి శివకుమార్, పద్మశ్రీ రమేశ్ గెల్లి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి రమేశ్ గెల్లి ఫౌండేషన్ ప్రాయోజకత్వం అందించింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ సమాజలో యువత సాధికారత పట్ల తన కట్టుబాటును మరొకసారి వ్యక్తం చేసింది.

## నూతనకల్ గ్రామంలో విజయవంతంగా ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

మేడ్చల్ మేజర్ న్యూస్ అక్టోబర్ 5 ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని నూతనకల్ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 2 విజయవంతంగా పూర్తయింది. టోర్నీలో ఆరు జట్లు పాల్గొనగా ఫైనల్ లో స్మాషర్స్ %జం% స్టిల్ కామెండర్స్ తలపడగా,రాము కెప్టెన్సీ లో స్టీల్ కమాండర్స్ జట్టు ఫైనల్ విజేతగా గెలుపొందడం జరిగింది. ఫైనల్లో అద్భుతంగా బోలింగ్ చేసి మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన నందుకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. టోర్నీ ఆశాంతం అద్భుతంగా రాణించిన కుమ్మరి సాయి బెస్ట్ బ్యాటర్ అవార్డు లభించింది. అలాగే ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ గారి భాగారి నవీన్ కుమార్ అవార్డు లభించింది. బెస్ట్ బౌలర్ గా చిన్నోళ్ల అక్షయ్ అవార్డు లభించింది. క్రీడలు మానసిక ఉల్లాసనికి ఎంతగానో తోడ్పడతాయని, యువత నేడు మొబైల్ ఫోన్ల వాడకంతో పక్కవారితో కూడా మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నారని దాని నుండి క్రీడల వైపు వారిని మళ్లించడం వారికి తగిన ప్రోత్సాహం అందించడం ఎంతో సంతోషంగా ఉందని క్రికెట్ టోర్నమెంట్ స్పాన్సర్, మంగలి శ్రీనాథ్, వడ్ల సాయికుమార్, మధు యాదవ్ పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయ ఢంకా మోగించాలి

-బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు రాజు నాయక్



ధారూర్,మేజర్ న్యూస్ (అక్టోబర్ 5): స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో భవిష్యత్ కార్యాచరణ సమావేశం జరిగింది.జడ్పీటీసీ తో పాటు అన్ని ఎంపీటీసీ లు సర్పంచ్ స్థానాలకు పార్టీ అభ్యర్థులు పోటీలో ఉంటారని ప్రస్తుతం మోదీ జీ సంక్షేమ పథకాల వల్ల ప్రజల్లో పార్టీ పైన గట్టి నమ్మకం ఏర్పడిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో పార్టీ జడ్పీటీసీ ఇంచార్జ్ సిహెచ్.వెంకటయ్య, మండల ఎంపీటీసీ ఇంచార్జి నరేందర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్,కృష్ణ రవీందర్ గౌడ్,ఎఎంసి మాజీ చైర్మన్ కావలి అంజయ్య, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు సాయి గౌడ్, ప్రధాన కార్యదర్శి గోపాల్,మాజీ సర్పంచ్ లు బాబయ్య ,శ్రీనివాస్ నాయక్ మరియు మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు : ఎస్సై నుమాన్ అలీ

బషీరాబాద్ మేజర్ న్యూస్ అక్టోబర్ 05) మండలం పరిధిలోని మైల్వార్ గ్రామం లో అర్ధరాత్రి సమయం 01.30 గంటల సమయంలో, బషీరాబాద్ పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తుండగా, ఇసుక అక్రమ రవాణా జరుగుతోందనే విశ్వసనీయ సమాచారం మేరకు, పోలీసులు మైల్వార్ గ్రామ శివారులోని వాగు ప్రాంతానికి చేరుకోగా, అక్కడ మైల్వార్ గ్రామానికి చెందిన మున్నూరు శామప్ప (తండ్రి: లక్ష్మప్ప) తన ట్రాక్టర్ లో ఇసుకను తీసుకుని వస్తుండగా, పోలీస్ సిబ్బంది ట్రాక్టర్ను ఆపి డ్రైవర్ను విచారించి, ఇసుక రవాణాకు సంబంధించిన ఎలాంటి అనుమతి పత్రాలు ప్రభుత్వ అనుమతులు లేకపోవడంతో, పోలీస్ సిబ్బంది ఆ ట్రాక్టర్తోపాటు ఇసుకను స్వాధీనం చేసుకుని, బషీరాబాద్ పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేశారు బషీరాబాద్ మండల పరిధిలో అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆదివారం ఎస్ఐ నుమన్ అల్లి హెచ్చరించారు

# అమ్మవారి ఊరేగింపులో ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ ఉప్పలపాటి



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ జేపీ నగర్ లో దసరా పర్వదినం పురస్కరించుకొని శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జరిగిన అమ్మవారి ఊరేగింపు పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలు ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని, అమ్మవారి ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో , శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్ ముదిరాజు, మహేందర్ ముదిరాజ్, అశోక్,దయానంద్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చిమ్మపూడి 'మాటకచేరి' కవిత్వం ఆవిష్కరణ!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః చిమ్మపూడి శ్రీరామమూర్తి రచించిన మాటకచేరి -కవిత్వాన్ని చిమ్మపూడి ఫౌండేషన్ త్యాగరాయగానసభలో ఆవిష్కరించింది. ముఖ్యఅతిథిగా డా.వెలుదండ నిత్యానందరావు తెలుగు విశ్వవిద్యాలయం వీసీ హాజరయ్యారు.పుస్తకాన్ని డా.కేవీ దంపతులకు కవి అంకితమిచ్చారు. చమత్కారం చేసేటప్పుడు ఉపన్యాసాల్లో ఈ కవిత్వపు వాక్యాలు ఉత్సాహాన్ని నింపుతాయని డా.కేవీ అన్నారు. మాటల చేత దేవతలు వరములిస్తారనేది వాస్తవమని, మాట వల్లే సద్గతి, దుర్గతి రెండూ సాధ్యమన్నారు. , మాటజారకుండా జాగ్రత్తపడాలని డా.కేవీ సూచించారు.మాటను సందర్భోచితంగా ఉపయోగించాలని డా.కేవీ తెలిపారు.తెలుగు విశ్వవిద్యాలయం వీసీ వెలుదండ నిత్యానందారావు,డా.రేవూరి అనంత పద్మనాభరావు,యదుమోహన్ , ధూళిపాళ అరుణ, అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థులకు ఉపయుక్తంగా మాటబలాన్ని ఎలా తెలుపుతుందో కేవీ వివరించారు. మాట అనేది-పట్టుబట్ట, పూలబుట్ట, తేనె ఊట, సుగంధపు తోట-అన్నారు. ఆ మాటే ఆకాశానికి, అధఃపాతాళినికి నెట్టేది..కీర్తిని , అపకీర్తిని ఇచ్చేది మాటేనని అన్నారు. మాట ప్రభావం గొప్పదని డా.కేవీ అన్నారు.ఈ పుస్తకాన్ని డా.వెలుదండ ఆవిష్కరించారు. మాటల గారడీచేసిన కవి చిమ్మపూడిని కేవీ అభినందించారు. ఈ కార్యక్రమంలో మధురమైన సంగీత రసాంజలి అందించిన -ప్రమద్వర, లాస్య, అభినవ్ రుషి,అవినాశ్-లకు రూ.5వేల నగదుపురస్కారాన్ని డా.కేవీ ప్రకటించారు. 100పుస్తకాలను తాను కొంటానని డా.కేవీ పేర్కొనడం విశేషం!!

# భక్తి పారవశ్యంతో అమ్మవారి విగ్రహ నిమజ్జనం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : , గాంధీనగర్ డివిజన్, చిక్కడపల్లి వివేక్ నగర్లోని శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలిలో నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం నిమజ్జన కార్యక్రమం సాంప్రదాయ పద్ధతుల్లో అత్యంత వైభవంగా జరిగింది. శనివారం సాయంత్రం ఆలయం నుండి మొదలైన ఈ నిమజ్జన కార్యక్రమంలో భాగంగా, అమ్మవారి ఊరేగింపును భంజంత్రీలతో లిచిక్కడపల్లి యూనియన్ బ్యాంకులి వరకు సాంప్రదాయబద్ధంగా తీసుకువచ్చారు. దీపాలతో మహిళల శోభాయాత్ర ఈ ఊరేగింపు దారిపొడవునా భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. వివేక్ నగర్ వాసులు, ముఖ్యంగా మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దారిపొడవునా అన్ని ఇళ్ల నుండి ప్రజలు బయటకు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళలు అమ్మవారికి హారతి ఇచ్చి ప్రసాదాలను స్వీకరించారు. అంతేకాకుండా, అమ్మవారి వాహనం వెంట లివివేక్ నగర్ వాసులు అందరూ ముఖ్యంగా దీపాలను పట్టుకుని మహిళలులి వారి పిల్లలతో పాటు పాల్గొనడం ఈ ఊరేగింపులో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఊరేగింపు ముగిసిన అనంతరం, అమ్మవారి నిమజ్జనం కోసం భక్తులు లిట్యాంక్ బండ్‌లికు బయలుదేరారు. ఈ ఘనమైన కార్యక్రమంలో లిబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి. గోపాల్, డాక్టర్ నరేష్ గౌడ్, దోనేటి సత్యం, వాణి శాస్త్రి, నర్సింగ్ రావు, శ్రీనివాస్, అఖిలేష్, గోవర్ధన్‌లి మరియు వివేక్ నగర్ వాసులు, మహిళలు, పిల్లలు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ నిమజ్జన వేడుకలు వివేక్ నగర్ వాసులలో భక్తి భావాన్ని, ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించాయి.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఓల్డ్ సిటీ చర్చస్ కన్వీనర్ బుర్ర గళ్ళ ఆనందం



చార్మినార్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఓల్డ్ సిటీ చర్చస్ కన్వీనర్ బుర్ర గళ్ళ ఆనందం అన్నారు, పాతబస్తీలోని వివిధ నియోజకవర్గాలలో ప్రభుత్వం ద్వారా కుట్టు మిషన్లు పొందిన లబ్ధిదారులతో కలిసి మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఏహెచ్ఎన్ క్రాంతి వెస్లీని కలిసి ధన్యవాదాలు తెలుపుతూ శాలువాతో, ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ జూనియర్ అకౌంటెంట్ అరుణ, క్రైస్తవ నాయకులు లాజర్, రవి కుమార్ కుట్టు మిషన్లు పొందిన లబ్ధిదారులు ఎస్తేర్ రాణి, మంజుల పద్మ సోనీ, ఎస్తేర్ తదితరులు పాల్గొన్నారు,

# సంబరాల్లో గీతామూర్తి!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :నిర్మల్ జిల్లా లోని స్వర్ణపురి ( సోన్) లో బతుకమ్మ ముగింపు సంబరాలు ఘనంగా జరిగాయి. మొదట మహిళలు పెద్ద సంఖ్యలో గ్రామం లోని ఉత్తరాది మఠం వేదిక దగ్గర గుమి గూడి పాటలు పాడి నర్తించారు. ఆ తర్వాత హనుమాన్ గుడి, శ్యామ్ మఠం దగ్గర మళ్ళీ జమ అయి బతుకమ్మ పాటలు పాడుతూ ఆనందంగా దగ్గరే ఉన్న వారికి గంగా నదిలో నిమజ్జనం చేశారు. ఈ ఏర్పాటు గ్రామ బ్రాహ్మణ సంఘ నేతలు రాము గారు, హనుమంత్ రావు గారు, సుధీర్ గారు మొదలైన వారు చేశారు. బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతా మూర్తి గారు ప్రత్యేక అతిథిగా విచ్చేశారు. ఇంకా ఈ పండుగ లో కిరణ్ గారు, జూనియర్ బోధా చార్యులు గారు, రోషి ణి శర్మ, సాహితీ, వర్షిణి, లక్ష్మీ గారు, మౌనిక, ఇతరులు పాల్గొన్నారు

## బిజెపి ప్రముఖులకు కౌలె జగన్నాథం దసరా శుభాకాంక్షలు

### శాలువాతో సత్కారం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃదసరా పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, ఓబిసి మోర్చా అధ్యక్షులు ఆనంద్‌గౌడ్‌లను అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి దసరా శుభాకాంక్షలు తెలుపుతు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐక్య సంఘం పటాన్‌చెరు అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి, సునంద, బిజెపి సీనియర్ నాయకురాలు ఉమారాణి, అఖిల భారత విశ్వకర్మ మహాసభ ప్రచార కార్యదర్శి సురేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిసి రోడ్డు పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 డివిజన్ గాజులరామారం భవాని నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆదివారం భవాని నగర్ లో పర్యటించి నూతన సిసి రోడ్డు పనులు పరిశీలించారు. అనంతరం బస్తీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచన బస్తీ నుండి పట్టణాల వరకు రాష్ట్రం నలుమూలల అభివృద్ధి కనబడలానేదే లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోలేని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక చొరువతో నియోజకవర్గం గణనియంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గోపాలకృష్ణ, జనరల్ సెక్రటరీ ప్రతాప్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వైపాండు, నర్సింగ్ రావు, మని కుమార్, చౌదరి, శివరాం, మహేందర్, మధుకర్, సుబ్రహ్మణ్యం, పాండు, సత్యనారాయణ, రామ్ రెడ్డి జగదీష్, కలీలు, బస్తివాసు, మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.